నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 26 జనవరి 2023



కల్లుగీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు రంగు నరేందర్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సహకారంతో దహన సంస్కారాల నిమిత్తం టాడి కార్పొరేషన్ నుంచి మంజూరు అయిన రూ.25 వేలను కార్పొరేషన్ అధికారులు రమేష్ రెడ్డి, రాజుతో పాటు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌తో కలిసి నరేందర్ గౌడ్ భార్య రంగు రేణుకకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు రణం వేంకటేశ్వర్లు, అనగోని నర్సింహులు, మద్దూరు మండల అధ్యక్షులు పోతుగంటి లింగం,దూలిమిట్ట మండల అధ్యక్షులు కొల సత్తయ్య, సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా కన్వీనర్ మేరిండ్ల శ్రీనివాస్, రాంపూర్ గ్రామ కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

అయ్యో పాపం సజీవ దహన సంఘటనపై చలించిన మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి చేగుంట మండలం చిన్నశివనూర్ గ్రామంలో మృతుల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు సజీవమైన సంఘటన చాలా బాధాకరమని, మనోవేదనకు గురి చేసిందని అన్నారు. ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్యాస్ సిలిండర్, స్టవ్‌ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ప్రజలకు గ్యాస్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మసుల శ్రీనివాస్, జడ్పీటీసి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ కొటారి అశోక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, ఉప సర్పంచ్ పాక స్వామి, పలువురు బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం టై బెల్టులను అందజేశారు. గ్రామానికి చెందిన చొప్పరి రేణుక దశరథం ఆర్థిక సహాయంతో విద్యార్థులకు బెల్టులను అందజేశారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ యాటేల్లి యాదమ్మ మల్లయ్య ఎంపీటీసీ పెద్దసాయిగారి యాదగిరి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండియన్ యూనిటీ చిత్రం ఆవిష్కరించిన రుస్తుం



నవ తెలంగాణ - సిద్దిపేట

అంతర్జాతీయ చిత్రకారులు రుస్తం భారతజాతి అస్తిత్వం, గణతంత్ర దినోత్సవ జండా పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ లో బుధవారం ఇండియన్ యూనిటీ, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చిత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం, గ్రైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, అబ్దుల్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

బీమా చేయండి ధీమాగా ఉండండి



నవ తెలంగాణ-దుబ్బాక

మనిషి లేని లోటు కుటుంబానికి తీర్చలేదని, ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేది జీవిత బీమా మాత్రమేనని, బీమా చేయండి ధీమాగా ఉండండి అంటూ పోస్టల్ మెదక్ నార్త్ సబ్ డివిజనల్ ఇన్ స్పెక్టర్ శ్రీరామ్ నరేష్ స్పష్టం చేశారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడ్‌కు చెందిన పిల్లి చరణ్ రూ.10 లక్షల పోస్టల్ బీమా కలిగి ఇటీవల అనారోగ్యంతో మరణించగా చెల్లించిన ప్రీమియం డబ్బులతో కలిపి రూ.10,49,521ల చెక్కును చరణ్ నామినీ పిల్లి లక్ష్మికి సర్పంచ్ తౌడ శ్రీనివాస్‌తో కలిసి బుధవారం అందజేశారు. ఉప సర్పంచ్ సుజాత మల్లేశం,ఏఎంసి డైరెక్టర్ కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు,పలువురు ఉన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా రాములు

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన కొంకటి రాములు నియమాకమైయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ కమిటీ జిల్లాధ్యక్షుడు బొమ్మల యాదగిరి రాములుకు నియమాకపత్రం అందజేశారు. మండల అనుబంధ కమిటీల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మంకాల ప్రవీణ్, రాజు, నాయకులు అజ్జు యాదవ్, శరత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఆహ్వాన పత్రిక అందించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కుటుంబ సమేతంగా సిద్దిపేటలో జరిగే తమ కుమారుడి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందించినట్లు సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆదర్శ యూత్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన అర్సం రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఇతర యూత్ సభ్యులకు ఆదర్శ యూత్ ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసలు కురిపించారు. పోతరాజు రమేష్, నాగరాజు, సంతోష్, గంగరాజు, సతీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలి













- **జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్**

నవ తెలంగాణ-కొండపాక

జిల్లాలోని ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసమిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కాన్ఫరెన్స్ గదిలో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు రిలీజ్ చేసిన 9 నిమిషాలు విడియో సందేశాన్ని వీక్షించారు. జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అందరితో ఓటరు ప్రతి చెపించారు. అనంతరం అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కుల, మత, జాతి ధనిక పేద అనే ఎలాంటి వర్ణ వివక్షత లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన ఏకైక దేశం మన భారతదేశమన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు అనంతరెడ్డి, విజేందర్ రెడ్డి, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో తహసీల్దార్ భూపతి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పాటు చేసి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ మద్దూరు సర్పంచ్ జనార్దన్ రెడ్డిని తహసీల్దార్ సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ తీసి ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, ఆర్ ఐ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటర్ నమోదు దినోత్సవాన్ని పురస్కరించుకుని 80 ఏళ్లు నిండిన సీనియర్ ఓటర్లను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంఆర్ఓ సలీంమియా, ఎంపీడీవో భాస్కర శర్మలు శాలువాలతో ఘనంగా సన్మానించారు .నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న యువతీ యువకులకు మంజూరైన ఓటర్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేసి మాట్లాడారు.18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు రాజిరెడ్డి, సందీప్, ఆర్ఐ నరసింహారెడ్డి, ఏపీఎం దాకయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేటలో బుధవారం తహసీల్దార్ చరణ్ సింగ్. ఎస్సై బాలరాజ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అవినీష్ రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులతో పట్టణ పురవీధుల గుండా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ ప్రభాకర్ లెక్చరర్లు రాజు అనంతరాజు శర్మ. అభిలాష్ శ్రీశైలం పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్: ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పండగల నిర్వహించుకోవాలని తహసీల్దార్ హర్దీప్‌సింగ్ అన్నారు. 13 అంతర్జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా టేక్మాల్ బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఓటు హక్కును బ్రహ్మాస్త్రముగా ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్ జెడ్పిటిసి సర్పైన్ సరోజ ఎంపీటీసీ నిమ్మ వాణి రమేష్మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ మజార్, దీప్తి తాసిల్దార్ మధుసూదన్, అరేయ్ సాయి శ్రీకాంత్ సీనియర్ అసిస్టెంట్ టు నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ సుభాష్ ఉన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మాక్ ఎలక్షన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు నామినేషన్లు వేసి ప్రచారం చేయడం జరిగింది. తదనంతరం పోలింగ్ నిర్వహించి కౌంటింగ్ చేసి గెలుపొందిన అభ్యర్థులకు నమూనా అధికారిక ధ్రువపత్రం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీతారాములు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణాదేవి, హరిప్రసాద్, కిషోర్, జ్యోతి, స్వప్న, రవికుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

నవ తెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది అందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కార్యాలయ సిబ్బంది కోసం కంటి వెలుగు-2 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ప్రారంభించారు. కంటి పరీక్షల తీరును పరిశీలించారు. రాష్ట్రం మొత్తం విజయవంతంగా కొనసాగుతున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డా. కాశీనాథ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి అందరికీ కంటి పరీక్షలు జరిపి అద్దాలను అందిస్తారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పని చేస్తున్నందున ఒకే రోజు అందరికీ పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదు కాబట్టి అందరికీ కంటి పరీక్షలు పూర్తి వరకు ఈ వైద్య శిబిరాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. ల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కంటి వెలుగు శిబిరాన్ని పర్యవేక్షించారు. కలెక్టరేట్ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరికి జాగ్రత్తగా పరీక్షలు జరిపాలని వైద్యాధికారి కి తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. సాయికిరణ్, డిఆర్డీఏ గోపాల్ రావు, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ జిల్లా అధికారులు వైద్య సిబ్బంది ఉన్నారు.





నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్ రాగుల సారయ్య, నంగునూరు సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ పాకాల కల్పన బాబు, ఉప సర్పంచ్ జక్కిరెడ్డి మల్లవ్వవార్డు సభ్యులు సాయిలు, ఎల్లం, శ్రీలత, శాంతవ్వ బాలవ్వ, రేణుక, వైద్యులు,స్పెషల్ ఆఫీసర్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శి. సిఏ, ఎఎన్ఎమ్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తృణధాన్యాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోండి

- **గీతం విద్యార్థులకు ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజ**



నవతెలంగాణ-పటాన్‌చెరు

దైనందిన జీవితంలో తణధాన్యాలను భాగం చేసుకోవాలని, ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా వాటిని భుజించడం అలవరచుకోవాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.నీరజా ప్రభాకర్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాది 2023' ప్రారంభోత్స వంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. మన పూర్వీకులు అన్నిరకాల తణధాన్యాలు తిని, వాటిలో మంచి పోషకాలు లభించడం వల్ల చాలా ఆరోగ్యంగా ఉండేవారని, కానీ ప్రస్తుత యువత పిజ్జా, బర్గర్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ తోపాటు బాగా పాలిష్ చేసిన వరి అన్నాన్ని తినడానికి అలవాటుపడి ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారని విచారం వెలిబుచ్చారు. ప్రతిఒక్కరూ తణధాన్యాలతో తయారు చేసిన వంటకాలను, అంటే రాగి ఇడ్లీ, రాగి దోస, కిచిడీ వంటి వాటిని కనీసం ఒక పూట అయినా తినేలా అలవాటు చేసుకోవాలని సూచించారు. వాటిలో కాల్షియం, ప్రోటీన్, ఫైబర్లు ఎక్కువగా ఉండడం వల్ల విరేచనం సాఫీగా అవుతుందని, తద్వారా దాదాపు సగం రోగాలు కూడా నయమవుతాయన్నారు. అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులు చిరుధాన్యాలను భుజిస్తే, అవి నెమ్మదిగా అరగడం వల్ల ఎక్కువసేపు శక్తిని విడుదల చేస్తాయని వీసీ డాక్టర్ నీరజ చెప్పారు.అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిపై గీతం అవగాహన కల్పించడం ముదావహమని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్త డాక్టర్ అనంత్ అన్నారు. మొక్కల ద్వారా వచ్చిన చిరుధాన్యాలను ప్రతిరోజూ భుజించగలమని, అందులో కూడా ప్రోటీన్ ఉంటుందని, అదే మాంసాహారాన్ని రోజూ తీసుకోలేమన్నారు. పలురకాల ఆహారాన్ని డై వర్సి ఫైడ్ ఫుడ్ ను భుజించడం వల్ల తగినంత పోషకాలు లభిస్తాయని, ఆరోగ్యం కూడా బాగుంటుందని చెప్పారు. తగినంత ప్రతిఫలం లభించేలా చేస్తే రైతులు కూడా ముందుకొచ్చి తణధాన్యాలను సాగుచేస్తారని విశ్వాసం వెలిబుచ్చారు.కొన్నిరకాల ఆహారాలు భుజించాక పొట్ట, మెదడు చాలా చైతన్యవంతంగా పనిచేస్తాయని, అలా మనకు అనుగుణమైన, అందుబాటులోని ఆహారాలను, మంచి అవగాహనతో భుజించడం అలవరచుకోవాలని ఉస్మానియా వర్సిటీకి చెందిన డాక్టర్ డి.కోదండరామ్ సూచించారు. ఏది, ఎప్పుడు, ఎంత తినాలనేది కూడా ముఖ్యమన్నారు.మంచి, పోషక విలువలున్న ఆహారపు అలవాట్లను చిరుప్రాయం నుంచే అలవరచుకోవాలని, సహజ సిద్ధంగా దొరికే అడవి పండ్లను, స్థానికంగా దొరికే నూనె గింజలను తినడం మంచిదని వికాస డైరెక్టర్ బి. సాలోమి యేసుదాస్ సూచించారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సి. అరుణారెడ్డి, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ దత్తాత్రి కె.నగేష, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరుధాన్యాలతో చేసిన పలురకాల వంటకాలను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు చిరుధాన్యాలతో చేసిన పలురకాల ఆహార పదార్థాల ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పలు అంశాలలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

జన స్వరంగా నవతెలంగాణ



నవతెలంగాణ-జిన్నారం

అనుదినం జనస్వరంగా నవతెలంగాణ దిన పత్రిక సమకాలీన సమాజంలో తమదైన పాత్రను నిర్వర్తిస్తోందంటూ జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ ప్రశంసించారు.బుధవారం జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్లో 2023 నవతెలంగాణ క్యాలెండర్ వావిలాల ఉప సర్పంచ్ నవనీత రెడ్డి బందంతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల ఆవిష్కరణలో నవతెలంగాణ బందం ముందు వరుసలో ఉండడం సంతోషమన్నారు. పత్రికలు సమాజానికి దిక్సూచికలని నవతెలంగాణ దిన పత్రిక చైతన్యవంతమైన కథనాలు, వార్తల ద్వారా ప్రజా గుండెచప్పుడుగా నిలుస్తుంది అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ తో పాటుగా వావిలాల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నవనీత రెడ్డి,మాదారం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఆది ఎల్లయ్య, నాయకులు యాదగిరి, జిన్నారం ఎల్లయ్య బందం పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అమ్మది పూర్ గ్రామంలో సీఎం సహా నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నట్లు చెప్పారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వెళ్లిన కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులను కొంతవరకు ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ఈ పథకం ఎవరు కూడా అమలు చేయడం లేదని కేవలం తెలంగాణ ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. అమ్మది పూర్ గ్రామానికి చెందిన మామిడి సాయికుమార్‌కు రూ.30 వేలు, సుజాతకు రూ.30 వేలు, రమేష్‌కు రూ.9 వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి ఆనందం, రమేష్ గౌడ్, హైమద్, నిజాముద్దీన్, బాలయ్య, శ్రీనివాస్, రామా గౌడ్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు క్యాంపు తనిఖీ



నవతెలంగాణ-కల్హేర్

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తొందరగా కంటి పరీక్షలు నిర్వహించాలని తహసీల్దార్ దప్పురత్నం, ఎంపీడీవో సుజాత అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామంలో గత 5 రోజులుగా కొనసాగుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని సందర్శించి గోపి రిజిస్ట్రేషన్, అయ్యార్ మిషన్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అద్దాల పంపిణీ ఆన్లైన్ నమోదును చూశారు. ప్రతిరోజు 300లకుపైగా కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. మండల వైద్యాధికారి విజయ్ కుమార్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ మాలి పాటిల్ భగవాన్, పిహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, మేల్ వర్కర్లు రామకృష్ణ ,తారా సింగ్, ఏఎన్ఎంలు కవిత, అత్త మార్టిస్ట్ డీఈవో ప్రవీణ్ , స్థానిక గ్రామ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్, పంచాయతీ సెక్రెటరీ నవీన్ రెడ్డి, ఆశకార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

ఆటోను ఢీకొట్టిన కారు

పలువురికి తీవ్ర గాయాలు









నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం నాగుల బండ వద్ద బుధవారం రాజీవ్ రహదారిపై ఆటోను కారు ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామం నుంచి ఆటోలో బచ్చన్నపేట గ్రామంలో బంధువులు ఇంట్లో శుభకార్యానికి 9 మంది వెళ్తున్నారు. నాగుల బండ హరిత హెూటల్ వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన కారు ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో మల్లీశ్వరి(38), లక్ష్మీ నారాయణ(42), తరుణ్(26)లకు తీవ్ర గాయాలయ్యాయి. సత్యనారాయణ(48), లక్కీ(25), మనోజ్(30), స్వరూప(32), మల్లేశం(43), వెంకటేశం(45)లకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న మొన్నటి అంబులెన్స్ సిబ్బంది మహేందర్ శ్రీనివాస్ చేరుకొని గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులు పరీక్షలు రాసే క్రమంలో వాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 27న పరీక్ష పే చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జనగామ నియోజకవర్గం బల్ల శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని చుంచనకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండే తమతమ లక్ష్యాలను ఎంచుకొని వాటికి నెరవేర్చుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు మురళి కృష్ణ, సుధాకర్, బూరుగు సురేష్ గౌడ్,బల్ల శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేశం, కాశెట్టి పాండు పటేల్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

ధర్మశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలోని శ్రీ పార్వతి బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ధర్మశాల నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన, స్వర్గీయ పీచర వేణుగోపాల్ రావు స్మారకార్థం, కుమారుడు పీచర శ్రీకాంత్ రావు (బాజీరావు) రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పోదిల కిషన్‌కు అందజేశారు. వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు స్వప్న ప్రభాకర్, బంజర్ పల్లి సర్పంచ్ రోమాల శంకర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

కారు అదుపుతప్పి సీఐకి స్వల్ప గాయాలు



నవతెలంగాణ-చేర్యాల

కారు అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొనడంతో సీఐ ప్రమాదానికి గురైన ఘటన చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చేర్యాల సీఐ మంచినీళ్ల శ్రీనివాస్ చేర్యాల నుంచి వరంగల్ వెళ్తుండగా ముస్త్యాల గ్రామ శివారులో క్రాసింగ్ వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొంది. దీంతో కారు ధ్వంసం కాగా సీఐ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆయనను చేర్యాలలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం జిల్లా కేంద్రంలోని మేడికేర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు సిద్దిపేట అడిసినల్ డీసీపీ అడ్మిన్ సందె పోగుల మహేందర్ మెడికేర్ ఆసుపత్రికి వెళ్లి సీఐ శ్రీనివాస్‌ను పరామర్శించారు. జరిగిన రోడ్డు ప్రమాదం గురించి ఆరా తీసి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.

విద్యార్థులకు బెల్టులు, ఐడీ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జక్కిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు బెల్టులు, ఐడీ కార్డులను బుధవారం సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.

పోలీస్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్


జిల్లాలో ప్రిలిమినరీ, ఫిజికల్ ఈవెంట్స్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సీపీ ఎస్.శ్వేత సూచించారు. బుధవారం పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై మెయిన్ ఎగ్జామ్స్ ఉచిత శిక్షణ శిబిరాన్ని పట్టణంలోని బీజేఆర్ భవన్‌లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజికల్ ఈవెంట్స్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు తప్పకుండా శిక్షణకు హాజరుకావాలని, హైదరాబాద్ నుంచి అనుభవం ఉన్న ఫ్యాకల్టీ 45 రోజులపాటు శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రతిరోజు స్లిప్ టెస్ట్‌లు, 19 గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు. స్టడీ మెటీరియల్ అందజేస్తారని తెలిపారు. చివరి మెట్టు విజయం కోసం శోధించి సాధించాలని సూచించారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మద్దూరు

అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై నారాయణ కోరారు. ఇటీవల మద్దూరు దూల్మిట్ట మండలంలోని మర్మముల కూటిగల్ గ్రామాలలో గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని చెప్పి వృద్ధులను టార్గెట్ చేసుకొని అపరిచిత వ్యక్తులు డబ్బులు వసూలు చేసి పరారైతున్నట్లు తెలిపారు అపరిచిత వ్యక్తులు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా 100కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు

నవతెలంగాణ 2
సంగారెడ్డి
గురువారం 26 జనవరి 2023





బీఆర్ఎస్‌లో కార్యకర్తలకు పెద్దపీట

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నుంచి కార్యకర్తలు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాశమైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లగ్గారం విక్రంరెడ్డి ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఆదర్శంగా ముందుకు తీసుకొని వెళుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, నాయకులు చంద్ర శేకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల సారాంశం ఒక్కటే



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రపంచంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతీ ఒక్కరు పరమత సహనం పాటించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామంలోని పిఎస్ఆర్ టౌన్ షిప్‌లో ఐపిసి షాలెం నూతన చర్చిని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రైస్తవుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలలోనూ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, చర్చి కమిటీ ప్రతినిధులు పాస్టర్ ఏ.మాత్యుబాబు, వీఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతులు, బదిలీల పట్ల టీఎస్‌యూటీఎఫ్ హర్షం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏడున్నర ఏండ్ల నిరీక్షణ తర్వాత ఉపాధ్యాయులకు పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినందుకు టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల పదోన్నతుల కోసం రూపొందిస్తున్న సీనియారిటీ లిస్టులో డీఎస్సీ సీనియారిటీకి రక్షణ కల్పించాలని, అదేవిధంగా పదోన్నతులలో రూపొందించే ఇంటర్సే సీనియారిటీలో మెరిట్ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరుతూ జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్‌కి టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి పక్షాన వినతి పత్రం సమర్పించారు. సీనియారిటీ జాబితాలు రూపొందించడంలో పారదర్శకత పాటించాలని లోతుపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా కార్యదర్శి కే. కృష్ణమూర్తి, ఎం. నరేష్, చందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ గ్రామాన కంటి వెలుగు

నవతెలంగాణ-జోగిపేట

గ్రామ గ్రామాన కంటి వెలుగు కార్యక్రమం బ్రహ్మాండంగా కొనసాగుతుందని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని రాష్ట్ర జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు కే. రమేష్ అన్నారు. బుధవారం ఆందోల్ మండల పరిధిలోని అక్సనిపల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న పరీక్ష విధానాన్ని పరిశీలించారు.తదుపరి కంటి పరీక్షలు చేసుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, కంటి వైద్య బృందం శాంత కుమారి, మహేందర్, కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం అభినందనీయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం అభినందనీయం అని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకట రెడ్డి నగర్ కి చెందిన యువకులు భానుప్రకాశ్ రెడ్డి, రేవంత్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ క్లబ్, గంగోత్రి ఫుడ్ కోర్ట్‌లను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, సాయిరెడ్డి, రఘునాథ రెడ్డి, శర్మా తదితరులు పాల్గొన్నారు.



ఖాతా దారులు బీమా చేసుకోవాలి

నవతెలగాణ-మనూర్

బ్యాంకు ఖాతా దారులు బీమా చేసుకుని ధీమాగా ఉండాలని ఏపీజీవీబీ మేనేజర్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం తుమ్నార్‌లో జరిగిన గ్రామ సభలో రైతులకు పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో ఉపాధి కల్పన చేసుకొని మహిళలు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నారు. పీఎంజేజేబీవై పథకంలో బీమా చేసుకుంటే రెండు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు వస్తాయన్నారు. అనంతరం బెగారిమారుతి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల రూపాయల చెక్కును అందజేశారు. సర్పంచ్ బ్రహ్మానందంరెడ్డి బ్యాంకు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు



కాండం తొలుచు, మొగి రోగాల నివారణకు జాగత్రలు తీసుకోవాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

వరి పంటను ఆలస్యంగా పొలంలో నాటడం వల్ల కాండము తొలుచు పురుగు, మొగి పురుగు ఆశించడం జరుగుతుందని వాటి నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తీరణాధికారి భాగేష్ రైతులకు సూచించారు. మండలంలోని పేరూరు గ్రామంలో పొలంలో నాటిన వరి పంటను బుధవారం పరిశీలించారు. ఈ పురుగు ముదిరిన నారును పొలంలో నాటడం, లేదా రాత్రిపూట ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం, వాతావరణ మార్పులతో నారును, నారుమల్లను ఆశిస్తున్నదన్నారు. దీంతో నారు ఎదుగుదలలో శక్తి లోపించి ఎండు ముఖం పడుతుందన్నారు. దీని నివారణకు కార్బోపురం 3జీ గుళికలు ఎకరానికి 10 కిలోల చొప్పున లేదా ఫ్లోరంట్రానిల్ పోల్0, 4జీ గుళికలు నాలుగు కిలోలు లేదా కార్బన్ హైకోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరానికి 8 కిలోల చొప్పున పొలంలో చల్లుకోవాలన్నారు. లేదా పొలంట్రాల్ పోల్ 03 మిల్లీమీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలన్నారు. దీంతో వరి నాటును ఆశించిన తెగుళ్ల నుంచి నివారణ కలుగుతుందన్నారు. రైతులు నిత్యము తమ పంట పొలాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ తెగుళ్లను వస్తే.. తమ దృష్టికి తీసుకు వస్తే పరిశీలించి సూచనలు, సలహాలు చేస్తామన్నారు.

దేశ సేవలో సంతో(ష్)షం

- 20 ఏళ్లుగా సైన్యంలోనే విధులు
- జవాన్ నుంచి కోబ్రా కమాండో దాకా పదోన్నతులు
- ఆదర్శంగా నిలుస్తున్న జోగిపేట పెద్దన్న సంతోష్



మాతృభూమికి సేవ చేయాలన్నదే అతడి సంకల్పం. దేశ రక్షణే తన ధ్యేయం. సైన్యంలో చేరాలి.. శత్రువులను గడగడలాడించాలి. భరతమాత ముద్దుబిడ్డగా తన రుణం తీర్చుకోవాలి. ఇదే చిన్నప్పటి నుంచి తనకు తెల్సిన లక్ష్యం, ధ్యేయం, గమ్యం అన్ని. అనుకున్న లక్ష్యం కోసం ప్రణాళిక వేసుకున్నాడు. ఒక్కో అడుగు ముందుకు వేశాడు. తను కలలుగన్న గమ్యాన్ని చేరుకున్నాడు. భారత సైన్యంలో చేరి.. 20 ఏళ్లుగా సేవలు అందిస్తున్నాడు. అతడే జోగిపేట పట్టణానికి చెందిన పెద్దన్న సంతోష్‌కుమార్ అలియాస్ మిల్ట్రీ సంతోష్. కన్నవారికి, కట్టుకున్న వారికి దూరంగా ఉంటూ.. నిత్యం చావు బతుకుల మధ్యం పోరాటం చేస్తున్నప్పటికీ.. దేశ సేవలోనే తనకు నిజమైన సంతృప్తి లభిస్తున్నదని సగౌర్వంగా చెబుతున్న మిల్ట్రీ సంతోష్ గురించి ఓ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన మధ్య తరగతి కుటుంబమైన కిష్టమ్మ, నాగభూషణం దంపతులకు 1983 మార్చి 28న సంతోష్ కుమార్ జన్మించాడు. సంతోష్‌కు చిన్ననాటి నుంచే దేశభక్తి అధికం. పాఠశాలకు వెళ్తున్న వయస్సులోనే దేశ సేవకోసం ఆలోచించేవాడు. ఎలాగైన సైన్యంలో చేరి భారతదేశ సేవకుడిగా విధులు నిర్వహించాలనుకున్నాడు. విద్యాభ్యాసం అంతా జోగిపేటలోనే పూర్తి చేసిన అనంతరం పోలీస్, ఆర్మీ రిక్రూమెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఆర్మీకి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ ముందుగా రావడంతో ఎంతో సంతోషపడ్డాడు. తల్లిదండ్రులను ఒప్పించి దేశ సేవ కోసం వెళున్నానంటూ ముందుకు సాగాడు. 2004లో సీఆర్పిఎఫ్ (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్)కు దరఖాస్తు చేయగా అందులో సెలక్షన్ అయ్యాడు. అప్పట్లో వేయి మంది హైదరాబాద్ నుంచి శిక్షణ కోసం లక్నో కెళ్లారు. అక్కడ సంవత్సరం పాటు శిక్షణ పూర్తి చేసి వీధుల్లో చేరారు. ఈ విధంగా సంతోష్ తాను కలలుగన్న జీవితంలోకి అడుగులు వేశాడు.

కుటుంబ ప్రేమను వదిలి.. దేశసేవకు కదిలి

సంతోష్ కుమార్‌కు 20 ఏండ్ల వయస్సులోనే ఆర్మీ ఉద్యోగం వచ్చింది. అప్పటి వరకు చిన్నపిల్లాడిలా ఇంట్లో తిరుగుతున్న అతను.. దేశసేవ కోసం ఇంటిని వదిలివెళున్నాడని తెలిసి తల్లిదండ్రులు ఒకింత బాధపడ్డారు. అయినప్పటికీ వారికి నచ్చజెప్పి.. తన లక్ష్య సాధనలో ముందుకు సాగారు. 'తాను ఒక్కడిని కుటుంబానికి దూరంగా ఉంటూ సేవలందిస్తే.. లక్షలాది కుటుంబాలు ప్రశాంతంగా నిద్రపోతాయి' అనే ఏకైక సంకల్పంతో దేశ సేవకు అడుగులు వేశారు. ఆయన దృఢ సంకల్పాన్ని తల్లిదండ్రులు కాదనలేకపోయారు. కాగా 2010లో నవీనతో సంతోష్‌కుమార్‌కు వివాహం జరిగింది. వారికి సంజన అనే 11 నెలల కూతురు కూడా ఉన్నది. వివాహం జరిగినప్పటికీ సంతోష్‌కుమార్ దేశ సేవను మరువలేదు. కుటుంబాన్ని జోగిపేటలోనే ఉంచి ఆయన విధులు నిర్వహించడానికి వెళ్లారు. అప్పుడప్పుడు వచ్చి కుటుంబంతో గడుపుతుంటారు. ఇంటికి వచ్చినప్పుడు కూడా దేశ రక్షణ, దేశగౌరవం గురించే ఎక్కువగా చర్చిస్తుంటారు. చుట్టు పక్కన పిల్లలకు దేశభక్తి గురించి చెబుతుంటారు. అనునిత్యం దేశ సేవకోసం పరితపిస్తున్న సంతోషన్న 'రియల్లీ గ్రేట్' అంటూ స్థానికులు ప్రశంసిస్తుండడం గమనార్హం.





వివిధ ప్రాంతాల్లో సేవలు..

2005 నుంచి 2009 వరకు జమ్మూ కాశ్మీర్‌లో సీఆర్పిఎఫ్ జవానుగా నాలుగేండ్లపాటు విధులు నిర్వర్తించారు. 2009-15 వరకు చత్తీస్‌ఘడ్ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. 2015-18 సంవత్సరం వరకు హైదరాబాద్ హాకీంపేటలో పనిచేశారు.

పదోన్నతులు..


2004లో సీఆర్పీఎఫ్ జవాన్‌గా విధుల్లో చేరిన సంతోష్ కుమార్ 2021లో హవల్దార్‌గా పదోన్నతి పొందారు. 2021లోనే కోబ్రా కమాండో ట్రైనింగ్ పూర్తి చేసి కోబ్రా కమ్యూనిటీగా మరోసారి పదోన్నతి సాధించారు. దీంతో సీఆర్పిఎఫ్ నుంచి కోబ్రా కమెండో బెటాలియన్‌లోకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం చత్తీస్‌ఘడ్ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు నిర్వర్తిస్తున్నారు.

టెర్రరిస్టులు, నక్సల్స్‌తో యుద్ధం..

2006లో జమ్మూ కాశ్మీర్‌లో ఆయన విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు టెర్రరిస్టులు బెటాలియన్‌పై అటాక్ చేశారు. కాగా వారితో పోరాడి కాల్చి చంపారు. 2015లో చత్తీస్‌ఘడ్‌లో నలుగురు నక్సలైట్లను మట్టుపెట్టారు. దీనికిగాను సంతోష్ కుమార్‌కు రివార్డులు కూడా వచ్చాయి.

రివార్డులు..

1. రెండు కమాండెంట్ కమాండిషన్ లెటర్స్
2. అంతరిక్ష సురక్ష సేవా పథక
3. రెండు డిజి. డిస్క్ మెడల్స్
4. డీజీ. కమెంటేషన్ లెటర్
5. మూడు క్యాష్ రివార్డ్
6. కమెండో లెటర్ అంబాసి ఇండియా భాగరత్



దేశ సేవకు యువత ముందుకు రావాలి : సంతోష్

ప్రస్తుతం యువత దేశ సేవకు ముందుకు రావాలి. దేశానికి సేవ చేసే భాగ్యం కలగటం ఎంతో సంతోషదాయకరం. మిలటరీ దేశానికి ఒక వెన్నుముక లాంటిది. దేశంలోని ప్రజలు సంతోషంగా నిద్రపోతున్నారంటే అది మిలటరీ ఉండటం వల్లనే. మిలటరీ వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. యువత ముందుకొచ్చి సైన్యంలో చేరాలి.



కబడ్డీ క్రీడాకారులకు జెర్సీల అందజేత

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట జై హనుమాన్ కబడ్డి జట్టు క్రీడాకారులకు జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ నాగరాజ్ (నాని) జెర్సీలను అందజేశారు. బుధవారం కౌన్సిలర్ నివాసంలో క్రీడాకా రులకు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని కోరారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. జై హనుమాన్ కబడ్డి అసోసియేషన్ సభ్యులు రాకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యా లయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణం, రంజోల్‌కి చెందిన బి రచమ్మాకు రూ.54,500, బాగారెడ్డిపల్లికి చెందిన టీ మోహన్‌లకు రూ.40,500 విలువ గల చెక్కులను అందజేశారు. ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్, సత్యం ముదిరాజ్, ఉపేందర్ తదితరులున్నారు.



ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఓ ఆయుధం

- ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీలు

13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా బుధవారం ర్యాలీలు నిర్వహించారు. కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు పలుచోట్ల సమావేశాలు, ర్యాలీల్లో పాల్గొని ఓటు ప్రాధాన్యతను వివరించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిర్భయంగా ఓటు వేసే హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. ప్రతీయేడు జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా జరుపుతున్నామన్నారు. ఓటు హక్కు ఓటు వినియోగం పై ప్రతి ఒక్కరూ పునరుత్తేజితులు, చైతన్యవంతులు కావాలన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, విధిగా ఓటు వేయాలన్నారు. గతంలో ఓటర్ నమోదుకు చాలా సమయం పట్టేదని, ఇప్పుడు ఆన్లైన్ ద్వారా, ఓటర్ పోర్టల్ లో,మ్యాన్వల్ గా ఏ విధంగానైనా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు అర్హులైన అందరూ ఎన్నికల్లో ఓటు వినియోగించుకునేలా ప్రేరేపితం చేయాలని సూచించారు. అనంతరం అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా సీనియర్ ఓటర్లను కొంతవందిని శాలువా పూలదండలతో సన్మానించారు. జాతీయ ఓటర్ దినోత్సవం పురస్క రించుకొని నిర్వహించిన రంగవల్లి పోటీలలో గెలుపొందిన విజేతలకు మరియు ఉత్తమ సేవలందించిన బిఎల్వోలు, తహసిల్దారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ప్రశంసా పత్రా లను కలెక్టర్ అద్దనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ అందజేశారు. అంతకుముందు సంగారెడ్డి పట్టణంలోని రిలయన్స్ సూపర్ మార్కెట్ నుంచి సమీకృత కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి, అదనపు డీఎస్పీ ఉష విశ్వనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, డిఎస్పీ రవీందర్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి నగేష్, తహశీల్ధార్ విజయ్ కుమార్, ఎలక్షన్ విభాగపు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ దినోవత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి ఎఆర్ డీఎస్పీ ఎస్.జనార్దన్ ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రాజ్యాంగం మనకు కల్పించిన ఒక గొప్ప ఆయుధం ఓటు హక్కు అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా, క్రమం తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ జెలెందర్ రెడ్డి, కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఆర్ఐలు కృష్ణ, రామారావ్, డీపీఓ సూపరిటెండెంట్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 ఏండ్ల వయస్సు నిండిన యువతీ యువకులందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు పట్టణంలో ఓటర్ చైతన్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం ఎదుట నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారత దేశం అన్నారు. ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ పరమేశం, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన శక్తి లభిస్తుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పటణంలోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. 18 ఏండ్ల వయస్సు నిండిని ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండటమే దీని ప్రధాన లక్షణమన్నారు. కాబట్టి యువత ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఐ.బీ అతిథి గృహం నుంచి ర్యాలీ నిర్వహించి ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియచేశారు. ఈ ఆర్డీఓ రమేష్ బాబు, తహసీల్దార్ స్వామి, పోలీసు శాఖ అధికారులు, వివిధ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, జర్నలిస్టులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా కళాశాలల్లో నిర్వహించిన రంగోలీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ అస్లాం ఫారూఖీ, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హరికుమార్, వివిధ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సిద్దన్న, సిద్ధారెడ్డి, సురేందర్‌రెడ్డిలు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు.

అమీన్‌పూర్ : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమీన్పూర్ డిప్యూటీ తహసిల్దార్ బొమ్మ రాములు కోరారు. ఓటరు జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్ పూర్ పరిధిలోని ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ రాములు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధమని, దాని వినియోగించుకొని ఎన్నికల్లో సరైన తీర్పును ఇవ్వాలని సూచించారు. కాలేజ్ యాజమాన్యం తరపున సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ పాల్ పాల్గొన్నారు.

వట్‌పల్లి : వట్‌పల్లిలో13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కును పొందిన వారిని శాలువాలతో సన్మానించారు. తహసీల్దార్ రాధాబాయ్, డిప్యూటీ తాసిల్దార్ షంబి రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రుక్ముద్దీన్, సర్పంచ్ సురేఖ, మాజీ ఎంపీటీసీ శివాజీ రావు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు ఓ వజ్రాయుధం లాంటిదని జిన్నారం ఎంపీడీఓ రాములు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేయించుకోవడంలో అలసత్వం విడిచి ఓటరుగా నమోదు కై ముందుకు సాగాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్లకు సన్మానం చేసి, ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజే శారు. డిప్యూటీ తాహసిల్దారు సతీష్ జిన్నారం గ్రామ పంచాయతీ అంతిరెడ్డిగారి సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్‌పర్సన్ కొలన్ రోజా రాణి, జిన్నారం తహశీల్దార్, కమీషనర్ ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొత్తగా నమోదైన ఓటర్లకు పుష్ప గుచ్చాలు అందించారు. మోడల్ స్కూల్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది బీఎల్ఓలు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్, సిర్గాపూర్‌లో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పుస్కరించుకుని తహసిల్దార్ నాగేశ్వరరావు, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్ అధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతీఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎస్సై ప్రశాంత్, ఉప తహసిల్దార్ పాషా, ఇన్చార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐ ప్రమోద్ వీఆర్ఏలు, సిర్గాపూర్, కల్హేర్ పాల్గొన్నారు.

పుల్కల్ : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో యువ కులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఓటు విలువ నేటికీ ఈ సమాజంలో చాలా మందికి తెలియకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఓటర్లు మేలుకొని ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకో వాలన్నారు. ఆయా గ్రామాల యువకులు, పలు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.






















నవతెలంగాణ 3
మెదక్
గురువారం 26 జనవరి 2023



కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-వెల్దుర్తి

కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ భాగ్యలక్ష్మి, తాసిల్దార్ సురేష్ కుమార్, ఎస్సై మధుసూదన్ గౌడ్‌లతో కలిసి పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రకృతిని చూడాలన్న ఆ అందాలను ఆస్వాదించాలన్న నేత్రాలతోనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి నేత్రాలకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు.

డీడీఎస్ పాత పంటల జాతరకు అడుగడుగునా ఆదరణ



నవతెలంగాణ-జహీరాబాద్

పాత పంటల యొక్క ప్రావిణ్యతను చాటుతూ నిర్వహిస్తున్న డీడీఎస్ పాత పంటల జాతర సభ్యులకు శకాపూర్ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. బుధవారం శాఖాపూర్ గ్రామానికి చేరుకున్న డీడీఎస్ జాతర బండ్లకు, అలాగే గ్రామానికి చెందిన సభ్యులు చుక్కమ్మ వినయ్‌కుమార్, నర్సమ్మ, లక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మిలకు ఎంపీటీసీ నర్సింలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు ఫయాజ్, ఇస్మాయిల్, మజీద్‌లో పాత పంటల జాతర సభ్యులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింలు మాట్లాడుతూ.. గత 23 ఏండ్లుగా డీడీఎస్ సంఘం సభ్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. పాత పంటలు కాదు నేడు ప్రతీ ఒక్కరి ఆహార దినుసులుగా తృణ ధాన్యాలు మారిపోయాయన్నారు. మాజీ చుక్కమ్మ, నరసమ్మ, కమలమ్మ చంద్రమ్మ, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-టేక్మాల్

పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్యూబ్ రూట్ ఫౌండేషన్, కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.10వేలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తును ఎంచుకొని చదువును కొనసాగించుకోవాలన్నారు. పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాల్సింది విద్యార్థులేనని గుర్తు చేశారు. 2001-2002 సంవత్సరంలో బోడుమెట్‌పల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను పదిహేల రూపాయల చొప్పున ఇద్దరు విద్యార్థులకు అందివ్వడం జరిగిందన్నారు. ఈ డబ్బును పై చదువులకు ఉపయోగించుకోవాలని చెప్పారు.

బొటనవేలి గోటి పై అంబేద్కర్ చిత్రపటం

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద శంకరంపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు అవుసుల శ్రీనివాస చారి తన బొటన వేలి గోటిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టాన్ని అందంగా రూపొంది ంచారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ చిత్రపటాన్ని సూక్ష్మస్థాయిలో గోటిపై రూపొందించడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. గతంలో సైతం శ్రీనివాసచారి ఇలాంటి సూక్ష్మ రూప కళాఖండాలను ఎన్నో రూపొందించారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

వసంత పంచమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రధాన ఆచార్యులు బి వీరప్ప బుధవారం తెలిపారు.. పెద్దలందరూ తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని వారు కోరారు.

బ్రహ్మోత్సవాల కోసం తహసీల్దార్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 28వ తేదీ నుండి 31 ఏది వరకు జరుగనున్నాయి. కాగా ఈ ఉత్సవాలకు రావాలని చేగుంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబుకు తన కార్యాలయంలో బుధవారం ఆలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్ముఖ్ ఇబ్రహీంపూర్ స్థానిక సర్పంచ్ దోరగొల్ల రాములతో కలిసి బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు.



భూ సమస్యల పరిష్కారానికి సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని డప్పూర్ గ్రామంలో గల రైతులకు పాస్‌బుక్కుల్లో నెలకొన్న తప్పులను సరిచేయడానికి బుధవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంటోని మాట్లాడుతూ.. ఈ సదస్సుల ద్వారా నేరుగా రైతులు, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని అక్కడే సవరించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయబ్ తహసీల్దార్ విజయలక్ష్మి, డప్పూర్ గ్రామ సర్పంచ్ రవి కుమార్, రెవెన్యూ ఆర్ఐ దుర్గయ్య, రెవెన్యూ సిబ్బంది అంజన్న గ్రామస్తులు ఉన్నారు.



ఏపీజీవీబీకి అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

నవతెలంగాణ-వట్‌పల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీజీవీబీ వట్‌పల్లికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అంబేద్కర్ సంఘాల మండల ప్రధాన కార్యదర్శి ఏపీజీవీబి బుధవారం బహుకరించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వల్లనే నేడు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెకల్ నర్సింలు, జనార్ధన్, వట్పల్లి మార్కెట్ కమిటీ వాచ్మెన్ నర్సింలు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికి సాయం

నవతెలంగాణ-జిన్నారం

సిద్దిపేట జిల్లా నార్సింగ్‌కి చెందిన మనుగుల సామయ్య కుమారుడు గణేష్ వివాహానికి పుస్తె మెట్టలను అలాగే మండల కేంద్రమైన జిన్నారం కు చెందిన నిరుపేద కుటుంబమైన డప్పు రాజు కుమారుడు శ్రీకాంత్ వివాహానికి బుధవారం బీజేపీ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోమడుగు రమేష్, సీత వెంకటేష్,జీల రవి,డప్పు భాస్కర్ ఎల్లన్న గారి వెంకటేష్ డప్పు సురేందర్ ,అశోక్ ,రాజు, బృందం పాల్గొన్నారు.

పటిష్ట రాజ్యాంగ అమలే నిజమైన స్ఫూర్తి

- రాజ్యాంగంతోనే గ్రామాల అభివృద్ధి
- దుర్వినియోగమవుతున్న ఓటు హక్కు
- నేటికీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం

నవతెలంగాణ-ఝరాసంగం

భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి నేటికీ 73 ఏండ్లు గడిచినా.. రాజ్యాంగ ఆశయాలను మాత్రం సంపూర్ణంగా సాధించలేదు. నేటి పరిస్థితి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉందని మాత్రం చెప్పలేని దుస్థితి. రాజ్యాంగ అమలులో అనేక అవరోధాలు, సామాజిక అంతరాలు, ఆకలి మరణాలు, ఆహార భద్రత, ప్రాంతీయ సమానతలు, ఆర్థిక దోపిడి వంటి అనేక అంశాలు గ్రామీణ వ్యవస్థపై గ్రామాలభివృద్ధికి ప్రశ్నార్థకంగానే మారింది.

గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. దీన్నే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ, పంచాయతీరాజ్ వ్యవస్థ అని కూడా అంటారు. గ్రామ రాజ్యం ద్వారా రామరాజ్యం ఏర్పాటు చేయాలని గాంధీజీ కలలు కన్నారు.ఆయన దృష్టిలో ప్రతి గ్రామ పంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యం. దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధే. అందువల్ల గ్రామాభ్యుదయానికి గ్రామపంచాయతీల ఏర్పాటు, వాటికి విస్తృత అధికారాలు ఇవ్వడానికి రాజ్యాంగం ప్రాధాన్యం ఇచ్చింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో గ్రామాల అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటుపడటానికి వీలు కల్పించారు. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామపాలన వ్యవస్థ అప్పటి సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా అయిదు ప్రధాన వృత్తుల ప్రతినిధులతో పనిచేసేది. అయితే ఇది ఎక్కువగా అణిచివేతకు గురయ్యేది. అయినా ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామాలలో సరైన మౌలిక వసతులు, కూడు, గూడు, గుడ్డ, ఈ మూడు సరైన రీతిలో కల్పించలేకపోతున్నాయంటే రాజ్యాంగ అమలు అనేది ఏ విధంగా జరుగుతుందో స్పష్టంగా తెలుస్తోంది. గ్రామపంచాయతీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు ఓటర్ల ద్వారా ఎన్నికవ్వడానికి కారణం రాజ్యాంగమే.



దుర్వినియోగం అవుతున్న ఓటు హక్కు...

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైంది. 18 ఏండ్లు వయసు పైబడిన వారికి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్న విషయం మనందరికీ తెలిసిందే. స్త్రీ ,పురుషులందరికీ కులమత వర్గలింగ జాతి భేదాలు లేకుండా సార్వజనిన ఓటు హక్కు ఇవ్వడం ద్వారా ప్రజాస్వామాధికారం కొనసాగుతుందని ఆయన విశ్వసించారు. కానీ వాస్తవంలో నేడు ఓటుకు నోటు అనేది ప్రవ శంగా పేరుకుపోయింది. కోట్ల రూపాయలను ఎన్నికలలో వెచ్చించి ఓట్లను కొనగలిగే ధనికులే నేడు ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ తమ ఖర్చు చేసిన సొమ్ముకు ఎన్నో రేట్లు రెట్టింపుగా తిరిగి సంపాదించుకున్నారని లక్ష్యంతో నేడు ఎన్నికలలో జరుగుతున్న వ్యవహారాలు మనకు తెలుసు. ఉదాహరణకు నాలుగు రోజుల క్రితం కర్ణాటకలో బీజేపీ నాయకులు తాము ఓటుకు 6000 చెల్లిస్తేనే తమకు ఓటు వేయాలని బహిరంగంగా చెప్పడం దీనికి నిదర్శనం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికల్లో జరిగే అక్రమాల విషయంలో చూసి చూడనట్లు పోవడం వలన ప్రజాభిప్రాయానికి అనుగుణమైన ప్రభుత్వాలు ఏర్పడడం లేదు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

కాలరాస్తున్న రాజ్యాంగ హక్కులు....

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని హక్కులను నేటి పాలకులు తూట్లు పడుతూ వస్తున్నారు. గత 73 ఏండ్ల రాజ్యాంగ అమలులో పాలకులు తమ స్వభావాన్ని మార్చుకోకుండా పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ వనరుల సంపద వంటి తదితర అనేక అంశాలకు అవరోధాలు కలిగిస్తూ రాజ్యాంగం ఏవైతే కల్పించిన హక్కులు ఉన్నాయో వాటిని కాలరాస్తూ రాజ్యాంగ పూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనడంలో ఎలాంటి సంయమనం లేదు. ప్రజల ఆర్థిక సామాజిక జీవన ప్రవ రాణాలు పెంపొందించడానికి రాజ్యాంగంలో 36 నుంచి 51 వరకు ఉన్న నిబంధనలో ఆదేశిక సూత్రాలను అమలు చేయాలని రాజ్యాంగం ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రస్తుత సమాజంలో సంపద కార్పోరేట్ వర్గాల వారి చెంతని పేరుకుపోతుంది. దీనికి నిదర్శనమే మొన్నటికి మొన్న ఆక్స్ఫాం నివేదిక బట్టబయలు చేసింది.

మద్యపాన నిషేధం జరిగేనా..?

గ్రామీణ ప్రాంతాలలో మద్యపాన నిషేధం అనేది ఒక కలగానే మిగిలిపోయింది. ప్రభుత్వాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నేడు మద్యంపైనే ఆధారపడి నడుస్తున్నాయి అనడంలో ఇలాంటి సందేహం లేదు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వారి సంపదలో 20 నుంచి 30% మద్యంపైనే ఖర్చు చేస్తున్నారనదానికి ఎన్నో సర్వేలు వెల్లడిస్తున్నాయి.అన్యాయాలు దోపిడీల నుంచి రక్షణ కల్పించాలి అనే సూత్రం నేటికి కూడా సఫలం కాలేదని మనకు నిత్యం జరుగుతున్న సంఘటనలు తెలియజేస్తున్నాయి.

రాజ్యాంగం ఎంత మంచిదైనా దాని అమలు చేసేవారు సవ్యంగా వివరించకపోతే అది విఫలమవుతుందని రాజ్యాంగం ఎంత చెడ్డదైనా అమలు చేసేవారు సజావుగా వ్యవహరిస్తే ఆ రాజ్యాంగం నిలబడుతుందని అంబేద్కర్ ఏనాడు హెచ్చరించారు. కాబట్టి రాజ్యాంగం ప్రజలకు కల్పించిన విలువలు, హక్కులను కాపాడే బాధ్యత నే తలపై మాత్రమే కాదు దేశ పౌరులు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు అందరిపైనా ఉంది. ఈ బాధ్యతను గుర్తించి రాజ్యాంగబద్ధంగా అందరం నిబద్ధతతో పనిచేసిన నాడే మన రాజ్యాంగం స్ఫూర్తిని నిలబెట్టిన వాళ్ళం అవుతాం. అంతేకాకుండా రాజ్యాంగం పూర్తిగా తెలిసినప్పుడే ఈ పాలకుల, ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టిన వాళ్ళం అవుతామనేది మనం గురుతెరగాలి.

ఓటు ప్రతీ ఒక్కరి నైతిక బాధ్యత









నవతెలంగాణ-మెదక్‌టౌన్

ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధం లాంటిదని.. ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో స్థానిక రాందాస్ చౌరస్తా నుండి ఐబి అతిథి గృహం వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులతో పాటు ఉద్యోగ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓట్ ఫర్ బెటర్ ఇండియా, మై ఓట్ మై ఫ్యూచర్ నినాదాలతో ఎంతో ఉత్సాహంగా ర్యాలీ సాగించారు. ఈ సందర్భంగా ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మీ ఓటే మీ స్వరం, మీ భవిష్యత్తుకు నాంది అని ఎటువంటి ప్రలోభాలకు లొంగక ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ ఏడాది ఓటును మించినది లేదు - నేను తప్పక ఓటు వేస్తాను అనే అంశంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు తో పాటు, 6-బి ద్వారా ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి, జిల్లా ఇంటర్మీయట్ విద్యాధికారి సత్యనారాయణ, మైన్స్ సహాయ సంచాలకులు జయరాజ్, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రావు, డిఎస్పీ సైదులు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ సిబ్బంది నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ గణపతి అధ్యక్షతన ఓటర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ అందరూ ఓటు హక్కును వినియోగచుకోవాలని ఆయన సూచించారు. నిర్భయంగా తప్పకుండా ఓటు హక్కును వినియోగించు కుంటానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు దినకర్, సరిత, రాణి, సమీరా, ఎన్‌సిసి సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు విశ్వనాథం, రాజా గౌడ్, అన్నపూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపేట : మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నుంచి కొత్త బస్ స్టాప్ వరకు తాసిల్దార్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఆర్ఐ యూసుఫ్ అలీ, బి శ్వేత, సీనియర్ అసిస్టెంట్ శ్వేత సుచిత్ర ,నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, రంజిత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీఆర్ఏలు శ్రీనివాస్, తిరుమలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వెల్దుర్తి : 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్ నమోదు చేసుకొని రానున్న రోజుల్లో మంచి ప్రజా సేవకుని ఎన్నుకోవడంలో భాగస్వాములవ్వాలని తహసీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉన్నారు.

పాపన్నపేట : మండల కేంద్రమైన పాపన్నపేటలో ఓటరు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పాపన్నపేట జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. ఓటు హక్కును వినియోగించుకోండి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షిం చుకోండి అంటూ నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం పాపన్నపేట ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గురుమూర్తి గౌడ్, పాఠశాల చైర్మన్ లక్ష్మీనారాయణ, పాపన్నపేట తహసీల్దార్ మహేందర్ కుమార్, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ చౌదరి ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ చౌదరి, పిడి చంద్రమోహన్, జంగం వీరేశం, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, వృక్ష శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్, రమేష్ సంతోష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోరాంచమ్మ ఆలయ సముదాయంలో నేడు సరస్వతి, గాయత్రీ హోమం

నవతెలంగాణ-మెదక్‌టౌన్

వసంత పంచమి సందర్భంగా మెదక్ పట్టణంలోని బోరాంచమ్మ దేవాలయ సముదాయంలో వెలసిన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈరంటి సత్యనారాయణ, జంగిటి పరమేశ్వర్, మెంగని నారాయణ తెలిపారు. నేటి ఉదయం నాలుగు గంటల నుండి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం నాలుగు గంటలకు వేద పారాయణం, ఐదు గంటలకు సుప్రభాత సేవా, 6 గంటలకు సరస్వతి అమ్మవారికి పంచామృత విశేష అభిషేకము ఉంటుందన్నారు. 9 గంటలకు గణపతి పూజ పుణ్యవచనం, 10 గంటలకు మహా సరస్వతి, గాయత్రి హోమము 12 గంటలకు జయదయా పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని సరస్వతి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.



సబ్సిడీ రుణాలపై మైనార్టీలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ముస్లిం మైనార్టీలకు సబ్సిడీ రుణాల పై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏపీజీవీబీ బ్యాంక్ అధికారులు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంక్ అధికా రులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 95 మందిదరఖాస్తు చేసుకున్నారని.. వారిలో అర్హులని ఎంపిక చేసి సబ్సిడీపై రుణాలు అందజేస్తామని బ్యాంక్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ, సెంట్రల్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నరసయ్య, బ్యాంకు స్టాప్ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో ఉద్యోగ అవకాశాలు



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టి నేపథ్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా వస్తున్నాయంటూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం శివనగర్ గ్రామ పరిధిలోని ఎల్ఈడి ఇండస్ట్రియల్ పార్కు నుండి గ్రామం వరకు రూ.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే. సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ బృందంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగానే రూ.2 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్‌ను ఎమ్మెల్యే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక విధానాల కారణంగా పలు ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులతో ముందుకు సాగుతున్నాయన్నారు. శివానగర్ ఎల్ఈడి పార్కులో నూతన పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆకాంక్షించారు.పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతం ప్రతి పల్లె ప్రతి గ్రామం ఆదర్శవంతమైన అభివృద్ధి పనులతో ముందుకు సాగేలా కృషి చేస్తున్నామంటూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ రేఖా కృష్ణ, ఎంపీటీసీ సంతోషి మహేష్, శివనగర్ మాజి సర్పంచ్ పూజారి రాజు, మాదారం సర్పంచ్ సరిత సురేందర్‌గౌడ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైశ్యులకు సముచిత న్యాయం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-జోగిపేట

వైశ్యులకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ సముచిత న్యాయం చేస్తున్నారని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం జోగిపేటలోని వాసవి కళ్యాణ మండపంలో రూ.20 లక్షలతో పునర్నిర్మించిన వాసవి కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వైశ్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కేసీఆర్ తోనే జరుగుతుందని అన్నారు. ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి ఆయా వర్గాల ప్రజలు తమ అవసరాలు తీర్చుకుంటున్నారని, అదే విశ్వాసంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో వైశ్యులకు తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వైశ్య కమ్యూనిటీ హాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మండపం అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు కేటాయిస్తానని ఆమెను ఇచ్చారు. అనంతరం వారిని శాలువా, పూలమాల, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ లు నారాయణ, మల్లికార్జున్ గుప్తా, మాజీ ఎంపీపీ రామ గౌడ్,తలెల్మ సర్పంచ్ లింగాగౌడ్, పట్టణ వర్తక, వైశ్య సంఘం అధ్యక్షులు రంగా సురేష్, రఘునాథ్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు జూకంటి లక్ష్మణ్, అందోల్, బీఆర్ఎస్ పుల్కల్ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, విజయ్ కుమార్, వైశ్య సంఘం నాయకులు రాములు, సత్య ప్రకాష్, ఆంజనేయులు, శంకర్, శ్రీనివాస్,కిషన్ పాల్గొన్నారు.



మహనీయుల ఆశయ సాధనలో యువత ముందుండాలి

నవతెలంగాణ-జోగిపేట

అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనకు యువకులు ముందు ఉండాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) -2023 మహనీయుల క్యాలెండర్‌ను అందోల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాటల్లాడుతూ.. మహనీయుల ఆశయాలు లక్ష్యాలు ప్రతిబింబించే విధంగా మహనీయుల ఫోటోలు నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా సమా జంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. అంబేద్కర్ పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనలో యువత ముందుండాలని వారి స్ఫూర్తిని అలవర్చుకోవాలనే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్, పూలే, కారల్ మార్క్స్, పెరియార్, నారాయణగురు,సాహు మహారాజ్,నెల్సన్ మండేలా ప్రజల కోసమే జీవితాంతం నిస్వార్థంగా సేవ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్,కృష్ణన్ చిత్రపటాలు నినాదాలతో కెవిపిఎస్ క్యాలెండర్ తీసుకురావడం జరిగిందన్నారు. మానీయుల ఆశయ సాధనకు నిరంతరం కేవీపీఎస్ కృషి చేస్తున్న అన్నారు. బీఆర్ఎస్ యువత అధ్యక్షులు ఆనందం, దళిత నాయకులు భానుతేజ,దుర్గయ్య, అనిల్ బుద్ధ, దుర్గేష్, హరికిషన్ గోపాల్ పాల్గొన్నారు.



విద్యాశాఖ డైరెక్టర్ క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని చిన్న శంకరంపేట సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం మండల పరిధిలోని దరిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మండల ఎస్జిటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంట నర్సింలు, దొంతి శ్రీనివాస్, మాట్లాడుతూ.. జీవో నెంబర్ 317 వలన స్థానికత కోల్పోతున్నా మన్న ఆవేదనతో ఉపాధ్యాయులు విద్యాశాఖ డైరెక్టరేట్ ముందు మౌన ప్రదక్షణ చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను 'టీచర్లా రౌడీలా'అని కించపరిచిన విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వెంటనే ఉపాధ్యాయులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమాజ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల బదిలీలలో జీరో ఇయర్ సర్వీస్ అవకాశం కల్పించాలని కోరారు. 317జీ.ఓ ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు బదిలీలు అయ్యేవిధంగా చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని కోరారు. మండల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ఎ.శివక్రిష్ణ, కోశాధికారి బి.ప్రవీణ్, సభ్యులు రాజు ,డి. సురేష్, రవి, పద్మ ,లలిత పాల్గొన్నారు.



జిల్లా రవాణా శాఖ సభ్యులుగా ఇర్షాద్ హుస్సేన్



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు, మాజీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఇర్షాద్ హుస్సేన్ జిల్లా రవాణా శాఖ సభ్యులుగా నియామకమయ్యారు. మంత్రి హరీశ్‌రావు నియమాక పత్రాన్ని హుస్సేన్‌కు అందజేశారు. ప్రజలకు ఆర్టీఏ సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలను సూచించారు. మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నేను పార్టీ కి అందించిన సేవలకు గుర్తింపు ఇచ్చి, తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని ఇర్షాద్ హుస్సేన్ అన్నారు. మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన నాయికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, సంపత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ పాఠశాలకు మైక్‌సెట్ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి లయన్స్ క్లబ్ , గజ్వేల్ స్నేహ లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ప్రజ్ఞా సంయుక్త ఆధ్వర్యంలో లయన్ పరమేశ్వరచారి జన్మదినం సందర్భంగా మైక్ సెట్, మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 3 జంబుకానాలను అందజేశారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అచ్చంగారి ఏగొండ, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరహరి ప్రసాద్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ మైత్రి వైస్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసరావు, కార్యదర్శి లయన్ యం. రమణారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు లయన్ మతిన్, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ప్రజ్ఞా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వందన, పద్మా రెడ్డి, నాగేశ్వరరావు గారు విద్యాధర రెడ్డి గారు లావణ్య, రమాకాంత్, సంతోష, రజనీ, సిద్దయ్య, వెంకటేశ్వరు , భ్రమరాంబ, మునీర్ ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కవిత, శకుంతల, గీత, విద్యార్థులు తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

నిరుపేదలకు సీఎం రిలీఫ్ పండ్‌తో మేలు చేకూరు తుందని టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోదండ లక్ష్మీకి రూ.16 వేలు, యెన్నం అనసూయకు రూ.14 వేల చెక్కులను అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పులిందర్ రెడ్డి, యాదవ రెడ్డి, నరసింహులు, నాగరాజు, రమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ పశువైద్యాదికారిగా రమేష్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పశువైద్యా ధికారిగా ముకులోత్ రమేష్ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పశువైద్యాధికారిగా విధులు నిర్వహిం చిన డా.రాకేష్ కుమార్ బదిలీపై జగదేవపూర్ మండలంలోని మునిగడపకు వెళ్లారు. మునిగడపలో విధులు నిర్వహించిన డా.రమేష్ బదిలీపై మర్కుక్ వచ్చారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ మండలంలో పాడి రైతులకు అందుబాటులో ఉంటూ పశువుల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.


బాధిత కుటుంబానికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేయూత



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోట్ల ఎల్ల య్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామ ర్శించారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండ లంలోని మోతే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోట్ల ఎల్లయ్య కుటుంబానికి దుబ్బాక నియో జకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేశారు. మోతే గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరంపల్లి యాదవ రెడ్డి, నవీన్, మడ్డి సత్య గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలతో 11 అడుగుల భారతదేశ చిత్ర పటం



నవ తెలంగాణ-గజ్వేల్

గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన కళారత్న రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత రామకోటి రామరాజు వివిధ రకాల కూరగాయ లను ఉపయోగించి వి నూతనగా భారతదేశ చిత్ర పటాన్ని అద్భుతంగా చి త్రించి బుధవారం రామకోటి కార్యాలయంలో ఆవి ష్కరించారు. రామరాజును అభినందించారు.

మొగిపురుగుతో చచ్చుబడుతున్న వరిపంటలు



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక, అక్బ ర్‌పేట భూంపల్లి మం డలాల వ్యాప్తంగా గ్రామాల్లో మొగిపురుగు సోకి పంటలన్నీ చచ్చుబడుతున్నాయని, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ సూచించారు. పోతారెడ్డిపేటలో చచ్చుబడిపోయిన వరి పొలాలను ఎంపీపీ కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఎంపీటీసీ మంద చంద్రసా గర్, ఏఎంసీ డైరెక్టర్ దేవరాజు, ఏఈఓ అనూష, బీఆర్ఎస్ నాయకులు బండి మురళి గౌడ్ ఉన్నారు.

సఫాయి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సఫాయి కార్మికురాలు ఎడ్ల గాలవ్వ భర్త ఎడ్ల మల్లయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 24న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మరణించాడు. విషయం తెలుసుకున్న నంగునూరు గ్రామ సర్పంచ్ చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి హరీశ్‌రావుకు ఫోన్‌లో తెలియజేయగా ఆయన సూచన మేరకు సర్పంచ్ మమత జయపాల్ రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నంగునూరు గ్రామ మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి మరో రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు దేవులపల్లి శోభ కనకయ్య, పందిళ్ళ జయపాల్ రెడ్డి, తుమ్మకోలు మాధవి రవీందర్ రెడ్డి, మండల టీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సానాదుల బాల పోచయ్య కుల పెద్దలు బడె రాజయ్య, గుట్ట మీది యాదయ్య, రాగుల యాదయ్య, బడె అశోక్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం





నవ తెలంగాణ-మిరు దొడ్డి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని తహసీల్దార్ ఉదయశ్రీ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన ఓటర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన వారు ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా దేశ సమగ్రతకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు వీరేశం అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ ఎమ్ వీరేష్, గిర్దావర్ బిక్షపతి ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాప్రతినిధులు ప్రజలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్: గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం నేషనల్ ఓటర్స్ డేను కళాశాల ప్రిన్సిపాల్ డా.పీవీ ఉమాశశి, వైస్ ప్రిన్సిపాల్, రాజనీతి శాస్త్ర అధ్యపకురాలు డాశెర్వాని ఆధ్వర్యంలో నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండినవారికి ఓటు హక్కును కల్పించడం భారత ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరమన్నారు. ఇలాంటి ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో 'జాతీయ ఓటరు దినోత్సవాన్ని' పురస్కరించుకొని బుధవారం ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, సర్పంచ్ పోతనక రాజయ్య ఓటరు ప్రతిజ్ఞ చేశారు.18 ఏళ్లు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకావాలన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు.ఎంపీడీవో భాస్కర శర్మ,ఏపీఎం దాకయ్య,భూమ్ పల్లి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.సాయి తేజస్విని,ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి,అంగన్వాడి టీచర్లు జ్యోతి, జయమ్మ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటును నమ్ముకోవాలి తప్ప అమ్ముకోవద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది ప్రజల చేతిలో ఉండే వజ్రాయుధ మని తెలిపారు. విద్యార్థులు,అధ్యాపకులచే ప్రిన్సిపాల్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. శ్రీధర్, కళాశాల సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ సమ్మయ్య, జూనియర్ అధ్యాపకులు డి. మధు, బి. విద్యాసాగర్, రవి, శ్యాంసుందర్, పరశురాములు, స్వప్న, కవిత, చంద్రమోహన్, సుధారాణి, అనూష, మానస, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.







28న కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-అక్కన్నపేట

ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధ ర్నాను జయప్రదం చేయలని సీఐటీయూ అనుబంధ సంస్థ అయిన బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ కోరారు. అక్కన్నపేట మండలం రేగొండ, గోవర్ధనగిరి గ్రామాల్లో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని, ఈ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. 55 సంవత్స రాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెల రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియూ అక్కన్నపేట మండల కన్వీనర్ సమ్మయ్య, భవన నిర్మాణ కార్మికులు చంద్రమౌళి, భాస్కర్, కే. లింగం, మల్లయ్య, సుదర్శన్, మధు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బెజ్జంకి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కొంకటి రాములు



నవ తెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి ఎస్సీ సెల్ మండల అధ్యక్షు లుగా కొంకటి రాములును ని యమిస్తూ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి బుధవారం సిద్దిపేటలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి, బెజ్జంకి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్‌కు ధన్యావాదాలు తెలిపారు. బెజ్జంకి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, బెజ్జంకి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంకాలి ప్రవీణ్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శానగొండ శరత్, అజ్జు యాదవ్, బెజ్జంకి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండిపెల్లి రాజు, బొనగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణ కోసం కంటి వెలుగు



మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

దృష్టిలోప నివారణకు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ విద్యాధర్, రెండో వార్డు కౌన్సిలర్ బాలమని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రెండో వార్డులో కంటి శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇస్తారన్నారు. క్యాంపులోనే మందులు ఇస్తారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే కంటి వెలుగును అమలు చేస్తున్నారన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో అమలు అవుతున్న ప్రతి ప్రభుత్వ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తూ సంక్షేమనికి చిరునామాగా నిలుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గొప్పగా ఆలోచన చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .తెలంగాణా ప్రభుత్వం అన్ని రకాల వ్యాధులకు చికిత్సను అందుబాటులోకి తెస్తూనే వారి సంక్షేమం కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకే దక్కుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, స్థానిక కౌన్సిలర్ బాలమని శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవాజ్ మీరా, రియాజ్ తదితరులున్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: మానవ జీవితంలో కళ్లు అతి ప్రధానమైనవని, ఈ రంగురంగుల ప్రపంచాన్ని కంటిచూపుతోనే చూడగలమని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎంపీడీవో వేలేటి భాస్కర్ శర్మ,భూంపల్లి పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.సాయి తేజస్విని,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,ఏపీఎం దాకయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి,అంగన్వాడీ టీచర్లు జయమ్మ,జ్యోతి,వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: మనిషి అవయవాలన్నింటికంటే కంటి చూపు ఎంతో ముఖ్యమైందని, 'సర్వేంద్రియాల్లో నయనం ప్రధానం' అన్నమాట ముమ్మాటికి సత్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 19 వ వార్డు ఆర్యవైశ్య భవన్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని కౌన్సిలర్ ఎంగారి స్వప్న రాజిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. నేటి నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ కేంద్రంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని, 19వ వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలాంటి రుసుము లేకుండా పరీక్షలు జరిపి మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, క్యాంపు వైద్య సిబ్బంది, ఆశాలు పలువురున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్: కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కంటి శిబిరం ప్రారంభం కావడంతో ఆయన కౌన్సిలర్ బాలమణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన లక్ష్యమని అన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఎంతోమందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని గుర్తు చేశారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు తగిన సలహాలు, సూచనాలు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మేకల కనకయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బుధవా రం స్థానిక ముదిరాజ్ భవ నంలో మర్కుక్ గ్రామ ముది రాజ్ నాయకుల ఆధ్వర్యంలో సేవా రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముది రాజ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ యువసేన పోలీట్ బ్యూరో సభ్యులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తూ రాజకీయంలో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చు కున్న మేకల కనకయ్య ముదిరాజ్ సమాజానికి గర్వకారణమన్నారు. మేకల కనకయ్య మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, సమాజ సేవలో ఎల్లపుడూ ముందు ఉంటానని తెలిపారు. మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ముదిరాజ్ సంఘ నాయకులు పుట్ట రమేష్,దండు మల్లయ్య అంజనేయులు, ఎగోండ స్వామి, భాస్కర్, నర్సింలు తదితరులున్నారు.

రూ.కోటితో 14వ వార్డు అభివృద్ధి: ఎమ్మెల్సీ



నవతెలంగాణ- గజ్వేల్

కోటి రూపాయలతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతున్నట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాద వ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా 14వ వార్డు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వారు చెప్పారు. కౌన్సిలర్ అల్వాల బాలేష్ కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉండి గత 20 సంవత్సరాలుగా ఎన్నికల్లో విజయం సాధిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి కౌన్సిలర్ అల్వాల్ బాలేష్, మాజీ కౌన్సిలర్ అల్వాల మాధవి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్ రజిత, గోపాల్ రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మున్సిపల్ ఏఈ శ్రీధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవాజ్ మీరా, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

విత్తనాలవలే విద్యార్థులు జ్ఞానాన్ని పంచాలి

- ఆదర్శ విద్యాలయ విద్యార్థులకు ఎమ్మెల్యే రసమయి సూచన
- ఆదర్శ విద్యార్థులకు పదో తరగతి పరీక్షా మూల్యాంకనల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

ఒక విత్తనం పది విత్తానాలకు జన్మనిచ్చినట్టు విద్యార్థులు నేర్చుకున్న తమ విజ్ఞానంతో ఉన్నతస్థాయికి ఎదిగి పదిమందికి ఆ జ్ఞానాన్ని పంచాలని మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచించారు. బుధవారం మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లిలోని ఆదర్శ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మంత్రి హరీశ్ రావు సహకారంతో రూపొందించిన డిజిటల్ మూల్యాంకన పుస్తకాలను ఎమ్మెల్యే రసమయి పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో బెజ్జంకి మండల ఆదర్శ విద్యాలయం అన్ని విభాగాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. బోధన సిబ్బంది విద్యార్థుల చదువులు వారి నడవడికపై ప్రత్యేక శ్రద్ధ వహించడం శుభపరిణామన్నారు. పరీక్షల్లో సాధించే ఉత్తీర్ణత, అనుత్తీర్ణతలను విద్యార్థులు పట్టించుకోకుండా విద్యార్థి దశను ధైర్యంతో ఎదుర్కొంటూ..కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి రాబోయే పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించి ఆదర్శ విద్యాలయాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపాలన్నారు. ఆదర్శ విద్యాలయ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని రానున్న రోజుల్లో రూపురేఖలు మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లదండ్రులు కష్టపడి విద్యాలయానికి పంపిస్తున్నారని..వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు మంచి నడవడికతో పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. వసతి గృహాల్లోని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.ఎంపీపీ నిర్మల,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎఎంసీ చైర్మన్ రాజయ్య,ఎంపీటీసీ గుభిరే శారధ, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,ఎంపీడీఓ రాము, ఎంఈఓ పావని, ప్రధానోచార్యులు హర్జీత్ కౌర్, ఏఎంసీ డైరెక్టర్ దీటీ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

కళా ఉత్సవాన్ని విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-రాయపోల్

విశ్వజన కళా మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గంగాధర్ రాజ య్య ప్రాంగణంలో ఈ నెల 29న రాయపోల్ గల్వ మధు సూదన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న విశ్వజన కళామండలి 45 సంవ త్సరాల కళా ఉత్సవాలను విజయవంతం చేయాలని విశ్వజన కళామండలి జాతీ య అధ్యక్షులు డా. మాస్టర్‌జీ, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్య దర్శి తుమ్మ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో కళా ఉత్సవం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు హాజరవుతారని తెలిపారు. మాస్టార్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఉంటుందన్నారు. ఆదిజాతీపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడా పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో విశ్వజన కలమాండలి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బాల నరసింహ, బిఎస్పి దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ సంజీవ్, మండల అధ్యక్షుడు స్వామి, తుడుం స్వామి, పరశురాములు, మధు,శ్రీనివాస్, అజయ్, రాజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- అఖిలపక్ష, జేఏసీ నాయకుల డిమాండ్





నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో ఇంటి పన్నులు పెంచే నిర్ణయా న్ని పాలకవర్గం, అధికారులు వెంటనే ఉపసంహరించు కోవాలని అఖిలపక్ష, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ఏ మున్సిపాలిటీలో లేని విధంగా అత్యధికంగా ఇంటి పన్నులను పెంచే ఆలోచన సరికాదన్నారు. మున్సిపా లిటీ పరిధిలోని సుందరయ్య నగర్, గుంటూరు పల్లి, వెలుగల వారి కాలనీ, బురాన్ మియా తోట, గడి తోట, బీడీ కాలనీ, బండపల్లి ప్రాంతాలలో అనేకమంది నిరుపేద కుటుంబాలు ఇంటి పన్నులు కట్టలేక దుర్భరమైన జీవితాలు గడుపుతు న్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో పన్నులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పట్టణ ప్రజల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పన్నులు పెంచాలి తప్ప ఇష్టానుసారంగా పెంచొద్దన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, అధికారులు ఆలోచించి పాత పద్ధతి ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్, మాజీ ఎంపీపీ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆగం రెడ్డి, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార-యాదగిరి, సందుల సురేష్, ఉడుముల ఇన్నమ్మ-భాస్కర్ రెడ్డి, తుమ్మలపల్లి లీల-సంజీవులు, ఎంఎస్పి డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,టీడీపీ మండల అధ్యక్షులు బాల నరసయ్య,ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దీపడగ నర్సింహా రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు తడక లింగం, పలు పార్టీల నాయకులు మంచాల చిరంజీవులు, ఈరి భూమయ్య, బండి సుదర్శన్, కాటం మల్లేశం, రాళ్ళబండి శశిధర్, పుట్ట రాజు,వలబోజు నర్సింహా చారి,గూడ రాజిరెడ్డి, పిల్లి జాషువా,రాళ్లబండి నాగరాజు, సంజయ్, ప్రశాంత్, నర్సిరెడ్డి, శంకరయ్య, సురేందర్, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులుగా బీజేపీ నేతలు

- బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి నిరోధకులుగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు మారారని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండ లాల ఇంచార్జి శివగారి అం జయ్య విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం అంజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.2.30 లక్షల కోట్ల విషయంలో నోరుమెదపని ఇరుపార్టీల నాయకులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పై ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్వే పట్టణ అధ్యక్షుడు యాట భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్ గౌడ్,కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ చింతల పర్శరాములు, కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు అఖిల్, పుల్లని రాజు పాల్గొన్నారు.



అల్లిఖాన్‌పల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని అలికాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరంలో ఎమ్మెల్యేకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. అయ్యర్ మిషన్తో కంటి పరీక్ష నిర్వహించే విధానాన్ని పరీక్షించి అనంతరం కంటి అద్దాలను కంటి పరీక్షలు పూర్తి చేసుకున్న ప్రజలకు ఎమ్మెల్యే అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన నూతన సీసీరోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలి,ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, కృష్ణపూర్ సర్పంచ్ కృష్ణ రెడ్డి, ఎంపీపీ తనయులు జలేందర్, గ్రామ సర్పంచ్ చాంది భాయ్, గ్రామ ప్రజలు, నాయకులు, రవి, వైద్య సిబ్బంది, సిహెచ్ ఓ ఏక్నాతం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, ఎంపీటీసీలు, అధికారులు, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.



నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని నమ్లిమెట్ గ్రామానికి చెందిన గొల్ల శివకుమార్ కుమారుడి నూతన వస్త్రధారణ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, జూజాల్పూర్ సర్పంచ్ జైపాల్ రెడ్డి తదితరులున్నారు.



పరిశ్రమలో లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి


రాజయ్య..

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలో ఎస్ఎన్‌జె సింథటిక్ పరిశ్రమలో మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని, వేధించిన వ్యక్తికి మద్దతు పలికిన యజమాన్యంపై కేసు నమోదు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎన్‌జె సింథటిక్ పరిశ్రమలో దినసరి వేతన కూలీగా పనిచేస్తున్న ఓ మహిళ పట్ల అదే పరిశ్రమలో పని చేస్తున్న గడ్డం శ్రీనివాస్ అనే వ్యక్తి గత కొన్ని నెలలుగా లైంగికంగా వేధిస్తున్నాడని, ద్వంద్వ అర్థాలతో అసభ్యకరంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. వేధింపుల గురించి పరిశ్రమ జియం, హెచ్ఆర్ మేనేజర్ కు ఫిర్యాదు చేస్తే తగ్గిన చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు న్యాయం జరగకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో అంబేడ్కర్ ఫోటో పెట్టాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి గణతంత్ర దినోత్సవాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటో పెట్టాలని కేవీపీఎస్ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. నేటి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ను గౌరవప్రదంగా పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ ఫోటో తప్పకుండా పెట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి. అశోక్ ఉపాధ్యక్షులు రాంచందర్, బహుజన సేన అధ్యక్షులు అనిల్ బుద్ధ,కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దాసు,దత్తు,మహేష్, మల్లేశం, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : జాతీయ జెండా ఎగురవేసే ప్రతీచోట అంబేద్కర్ ఫోటో తప్పనిసరిగా పెట్టా లని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వి.రామచందర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నేటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలం కేంద్రంలోని 24 గ్రామపంచాయతీల్లో జాతీయ జెండా ఎగురవేసే దగ్గర అంబేద్కర్ ఫోటో తప్పనసరిగా పెట్టాలన్నారు. అంబేద్కర్ ఫోటో లేకుండా జెండా ఎగర వేసిన వారిపై ఎంపీడీవో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ప్రతిఘటన ఎదుర్కో వాల్సిన పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. కేవీపీఎస్ నాయకులు సతీష్, రమేష్, అనిల్, శ్రీను, మధు పాల్గొన్నారు.

వైద్యారోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య రంగ ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనా ను అరికట్టడంలో సమర్థవంతంగా పని చేస్తునారన్నారు. వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని కేడర్ల కాంట్రాక్టు ఉద్యోగులను యధావిధిగా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని కేడర్ల ఉద్యోగులకు ప్రమో షన్స్ కల్పించాలని, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, 2023 జూలై 1 నుంచి రావలసిన రెండవ పి.ఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లోని రెండవ ఏ.ఎన్.ఎంలు, ఇతర అన్ని కేడర్ల ఉద్యోగులు, డీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు, 104,108, అర్బన్ హెల్త్ సెంటర్స్, ఆయూష్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు రెగ్యులర్ ఉద్యోగులకు కూడ ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సంగారెడ్డి మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్.అనిల్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సూపర్డెంట్‌కి వివరించారు. కాగా తన పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ నాయకురాలు అనిత, శ్రీవాణి, వసంత సునంద, రాజు, విజయ్ కదిరం, పనిందర్ పాల్గొన్నారు.

క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. కౌన్సిలర్ తండ్రి కీర్తిశేషులు ఆకుల అంజయ్య జ్ఞాపకార్థంతో జోగిపేట ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో అందోల్ మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన తండ్రి పేరు మీద స్థానిక యువకులు కబడ్డీ పోటీలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రంగా సురేష్, హరికృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, నిర్వాహకులు హరిబాబు, సాయి తేజ, శేఖర్ లు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.12000 వేల నగదు బహుమతి తోపాటు ట్రోఫీ, రెండో బహుమతిగా రూ.8000 ట్రోఫీ, మూడో బహుమతిగా రూ.5000 నగదు బహుమతి తో పాటు ట్రోఫీ అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

పేదింటి వివాహానికి రూ.20 వేల సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరన్నగూడెం గ్రామానికి చెందిన మున్నూరి సత్యనారాయణ- సంతోష దంపతుల కూతురి వివాహానికి పటాన్చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ రూ.10 వేలు, అదే గ్రామానికి చెందిన మైనారిటీ షేక్ ముర్షిద్ కూతురి వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాజు, భిక్షపతి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





వీవోఏలకు కనీస వేతనంగా రూ.15 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

వీవోఏలకు కనీస వేతనంగా రూ.15 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వాజిద్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలానికి చెందిన వీవోఏలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వాజిద్ అలీ మాట్లాడుతూ.. ప్రస్తుతం వీవోఏలకు రూ.2900 సెర్ఫ్ ద్వారా గౌరవ వేతన, గ్రామ సమాఖ్య ద్వారా రూ.2 వేల వస్తున్నాయన్నారు. పెరిగిన నిత్యసవర ధరలకు వచ్చే గౌరవ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వివోఏలకు వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-జోగిపేట

పోలీస్ నియామకాల్లో జరిగిన తప్పులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యూవజన కాంగ్రెస్ పిలుపుమేరకు అందోల్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హనుమాన్ చౌరస్తాలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, స్టేట్ సెక్రెటరీ నాగరాజ్, ఆందోల్ మండల యువ జన కాంగ్రెస్ అధ్య క్షులు ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. పోలీస్ నియా మకాల్లో ప్రభుత్వం తప్పిదాలు చేసిందని, తక్షణమే వాటిని సవరించాలని డిమాండ్ చేశా రు. అర్హులైన అభ్యర్థులకు నియమకాలు చేపట్టా లన్నారు. డాకూర్ ఉపసర్పంచ్ అజయ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



మా భూములు ఇచ్చేది లేదు..

నవతెలంగాణ-మునిపల్లి

సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి ఎలాంటి పరిస్థితుల్లో తాము భూమి ఇచ్చేది లేదని మునిపల్లి మండలం తక్కడపల్లి చిన్న చెల్మడ గ్రామాల రైతులు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం సర్వేయర్లను అడ్డుకున్నారు. బాధిత రైతులు మాట్లాడుతూ.. తమకు, భూ యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వే చేసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా సర్వేయర్లు రెవెన్యూ అధికారులు పోలీసులు దౌర్జన్యంపూరితంగా వ్యవహరిస్తున్నారని తమకు ఎలాంటి సమాచారం లేకుండా భూమిని ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు. నిరసన చేసిన వారిలో ఎంపిటిసి రాజశేఖర్ చిన్న చెల్మడ గ్రామానికి చెందిన వీరన్న గొల్ల శేఖర్ కుమ్మరి నరసింహులు,పాల్గొన్నారు. రైతులను పోలీసులు చేశారు, సీఐ నవీన్ కుమార్, స్థానిక ఎస్ఐ చల్లా రాజశేఖర్, వారి బృందం ఉన్నారు.

13 మంది జూదరుల అరెస్టు

రూ.1.30 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-నర్సాపూర్

పూదం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.1.30 లక్షలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై గంగరాజు తెలిపారు. బుధవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గంగరాజు విలేకరులకు వివరాలు వెల్లడించారు నర్సాపూర్ పట్టణలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో ఉన్న మూతపడ్డ అల్యూమినియం పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో కొందరు జూదం ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం పోలీసులు దాడులు చేశారు. జూదం ఆడుతున్న శివకుమార్, శ్రీకాంత్, దొరబాబు, సల్మాన్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, కొలకంటి శ్రీకాంత్, చిక్కురి తేజ, మడపతి శివకుమార్, సతీష్, సిరిమన్ సాయిలు, ఇన్నారెడ్డి, సాయిబాబా, గంగరాజులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.30 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని శ్రీ మహా లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన అలుమల్ల సబిత కిషన్ రెడ్డి రూ.లక్ష నూట పదహారు వేల చెక్కును బుధవారం సర్పంచ్ తోడేటి రమేష్ సమక్షంలో అందజేశారు. అలుమల్ల మణవ్వ బుచ్చి రాంరెడ్డి జ్ఞాపకార్థం స్మారకర్థం విరాళాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాడికొండ గురువారెడ్డి, అలమల్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేంరెడ్డి ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-తొగుట



ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగులో బాగంగా ఆరవ రోజు 161 మంది స్క్రీనింగ్ చేశామని తెలి పారు.కంటి శుక్లాలు 9,కంటిపై కొవ్వు 1,మెల్లకన్ను 2,చదువు కోసం ఉపయోగించే అద్దాలు 31,అద్దా లు అడర్ చేయించినవి 30 మందికి చేయించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వేజర్ శ్యామల, ఏఎన్ఎంలు రజిని, అనురాధ,ఆప్తమా, అప్తోమెట్రిస్ట్ సాయిలు, ఆశా కార్యకర్తలు,స్వేచ్ఛా, కవిత, లావణ్య, మహేశ్వరి, నవీన తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-తొగుట



ప్రయివేటు వైద్యం చేసుకున్న వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్‌తో సహకారం అవుతుందని మెట్టు వరలక్ష్మి స్వామి అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో మెట్టు జయమ్మకు రూ.16 వేల చెక్కును అందించారు. చెక్కు మంజూరు చేసిన మంత్రి, ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

నవ తెలంగాణ-రాయపోల్



ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటే వజ్రాయుధమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలకమని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించారు. వయోజనులం దరూ ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు అలాగే గ్రామంలో బ్యాగరి లచ్చవ్వ, గల్వ భూపతిరెడ్డి వృద్ధ ఓటర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సహదేవ్, ఎంపీడీవో మున్నయ్య, ఎస్సై షేక్ మహబూబ్, ఆర్ఐ భాను ప్రకాష్, స్థానిక సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, కానిస్టేబుల్ మహేష్, అంగన్వాడి టీచర్ పద్మ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితర్నులు పాల్గొన్నారు.

రింగురోడ్డుతో ప్రజలకు ఎంతో మేలు



నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట రింగు రోడ్డుతో పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆర్ అండ్ బీ డీఈ బాల ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని తుక్కపూర్ నుంచి గణపూర్ మీదుగా బుస్సాపూర్ వెళ్లే సిద్దిపేట రింగు రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రానికి రింగు రోడ్డు నిర్మాణం ఎంతో అవసరం అన్నారు.జిల్లా కేంద్రానికి వివిధ నగరాలకు,పట్టణాలకు వెళ్తున్న రోడ్లకు వెళ్లేందుకు సిద్దిపేట రింగు రోడ్డు ను నిర్మాణం చేస్తున్నారని తెలిపారు.రూ.160 కోట్లతో దాదాపు 55 కిలో మీటర్ల రింగ్గు రోడ్డు పనులు శర వేగంగా కొనసాగుతున్నా యన్నారు.ఈ రింగు రోడ్డు నిర్మాణం లో 7 మండలాలు,10 గ్రామాలను అందుబాటులో ఉంటుందన్నారు. ఈ రోడ్ నిర్మాణం వల్ల రెండు వైపుల ఉన్న పంట భూములకు,రైతు లకు,ఆయా పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఇరు వైపుల ఉన్న రైతుల భూములు కోల్పోవడం వాస్తవమే అయిన వారికి రోడ్ నిర్మాణం వల్ల మంచి విలువ,సౌకర్యం కలుగుతుందన్నారు.రోడ్లపై కేజీవిల్ తో తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు నిర్మాణం చేస్తుంటే నాట్లు వేసే సమయంలో కేజీవిల్ వేసు కొని దర్జాగా రోడ్లను దున్నేయడం సరి కాదని అన్నారు. ఇప్పటి కైన రైతు లు గమనించి ఈ రోడ్లపై కేజీవిల్ తో దున్నేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఆయన వెంట ఏఈ దన్ రాజ్,సబ్ కాంట్రాక్టర్ జెయెస్ఆర్ కన్స్ ట్రాక్షన్ సిబ్బంది ఉన్నారు.

నూతన వాటర్ ట్యాంకు నిర్మాణం కోసం భూమిపూజ

నవతెలంగాణ-తొగుట



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో నూతన వాటర్ ట్యాంకు నిర్మాణం చేస్తున్నామని సర్పంచ్ కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బండారుపల్లి గ్రామంలో రూ.18 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ నూతన వాటర్ ట్యాంకు నిర్మాణం ప్రారంభించామన్నారు. నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాష్టి రమేష్,పంచాయతీ కార్యదర్శి అశ్విని,ఆర్డబ్ల్యూయెస్ రోహిత్, వార్డ్ సభ్యులు మజ్జిగ వెంకట్ రెడ్డి, కోల అరుణ శ్రీనివాస్ గౌడ్, కోల వెంకటస్వామి, కోలా స్వరూప శ్రీకాంత్ గౌడ్, కవిత బిక్షపతి, కొమిరి మన్నెమ్మ,ఎఎంసీ డైరెక్టర్ మ్యాడల కిరణ్ కుమార్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కొమ్మిరి సత్యనారాయణ,యూత్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నీల రాజయ్య,నాయకులు దాసరి పరశురాములు,బి మరి నరసింహులు, కోలా కనకరాజు, వడ్ల నర సింహ చారి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

శక్తి కేంద్ర ఇన్‌చార్జీల సమావేశం

నవతెలంగాణ-తొగుట



రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి అందరు కృషి చేయాలని బీజేపీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ అంజిరెడ్డి అన్నారు. బుధ వారం బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు విభీషన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శక్తి కేంద్ర ఇంచార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవ త్సరంలో రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.కేంద్రప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లో వివరించి ప్రతి గడప గడప కు వివరించాలని సభ్యులను కోరారు. ఈ రాష్ట్రంలో నిజాం, నిరంకుశ పాలనకు చరమగీతం పడాలని, బీఆర్ఎస్ పార్టీని ప్రజ లు నమ్మడం లేదన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణాలో అదికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ యెస్ఎన్ చారి,చింత సంతో శ్,తొగుట వైస్ ప్రసిడెంట్ చెందు గౌడ్,స్వామి రెడ్డి,ప్రధాన కార్యదర్శి పరమేష్,యూవ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ దాస్,ఎల్లారెడ్డిపేట ఉప సర్పం చ్ ప్రవీణ్ రెడ్డి,గుడికందుల ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్,దళిత మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్,ప్రభాకర్, రమేష్, స్వామి, శ్రీకాంత్,నర్సింహారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దాతల కృషి అభినందనీయం

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు లక్కాకుల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ వర్ధాజ్ పూర్ మాజీ సర్పంచ్, మండల కోఅప్షన్ లక్కాకుల సాహేర నరేష్ స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం అభినందనీయమని వర్ధరాజ్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు వేముల మల్లేశం అన్నారు. బుధవారం మండల పరిధిలోని వర్ధరాజ్ ప్రాథమికోన్నత పాఠశాలలో 141 మంది విద్యార్థులకు లక్కాకుల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ లక్కాకుల నరేష్, వారి తండ్రి కీ.శే లక్కాకుల పెంటయ్య పటేల్ జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.50 వేల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ ,జడ్పీటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపీటీసి ఫోరం మండలాద్యక్షులు కృష్ణ యాదవ్, ఎస్ఎమ్సీ చైర్మన్ అంతని చంద్రయ్య, ఉపాధ్యాయులు ఇబ్రహీం,వెంకటేష్,కనకారావు, కవిత,పద్మజ ,విద్యార్థులు, తదితరులున్నారు.

వీరభద్ర మొబైల్ షాప్‌లో చోరీ



నవతెలంగాణ-సంగారెడ్డి

దుండగులు మొబైల్ షాప్‌లో షట్టర్ పగలగొట్టి 35 సెల్ ఫోన్‌లను ఎత్తుకెళ్లిన ఘటన సంగారెడ్డిలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కంది మండలం చర్లగూడెం గ్రామానికి చెందిన వీరన్న ప్రస్తుతం సంగారెడ్డి బైపాస్‌లోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతను స్థానికంగా కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న సిమ్లా బేకరీ పక్కన వీరభద్ర మొబైల్ షాప్ పేరిట వ్యాపారం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఈ నెల 24న రాత్రి 10.30 గంటలకు షట్టర్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పక్కన బేకరీలో పని చేసే బాబా వీరన్నకు ఫోన్ చేసి ఎవరో మీ షాప్ షట్టర్ తాళాలను పగలగొట్టారని, షట్టర్ పైకి ఎత్తి ఉందని సమాచారం అందించాడు. వెంటనే అతను షాప్‌కి వచ్చి చూసేసరికి లోపల ఉన్న పలు కంపెనీలకు చెందిన 35 సెల్‌ఫోన్లను ఎవరో ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్, నాగారం గ్రామంలో భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ ధర్నా కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మండల కన్వీనర్ బుల్లి సుధాకర్, సిఐటియు నాయకులు సదానందం భవన నిర్మాణ కార్మికులు సంతోష్, శంకర్, రాజు, సంపత్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు.